క్లుప్తంగా

రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం అర్బన్: ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రక్తదానంతో మరొకరి ప్రాణాలు కాపాడొచ్చని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని పీఆర్‌టీ సర్కిల్‌లో గురువారం సత్యసాయిబాబా జయంతి సందర్భంగా శ్రీ చౌడేశ్వరిసేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రక్తదానం చేస్తున్న యువకులను అభినందించారు. రక్తదాన శిబిరంలో 62 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గజ్జల శివ, కేతా లోకేష్, జేసీబీ రమణ, శంకర్ తేజ, నాయకులు గుండా ఈశ్వరయ్య, సిద్ది రాజేష్, కిష్ట, గుర్రం రాజా, బీరే శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ధర్మవరం: అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణంలోని 10వ వార్డు కౌన్సిలర్ పెనుజూరు నాగరాజును గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పరామర్శించారు. ఇటీవల కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు గొంతుకు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పేదలకు వరం 'వైఎస్సార్ బీమా'



మృతుడి భార్య కళావతికి రూ.5 లక్షల చెక్కు అందజేస్తున్న ఎంపీపీ అమరనాథ్ రెడ్డి

కదిరి అర్బన్: మండల పరిధిలోని వై.కొత్తపల్లిలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రైతు రామాంజనేయులు కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం కింద రూ.5 లక్షల చెక్కు మంజూరైంది. గురువారం ఈ చెక్కును ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి తదితరులు మృతుడి భార్య కళావతికి అందజేశారు. రైతు మృతి చెందిన 22 రోజుల్లోపు బీమా మంజూరు చేయించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డికి మృతుడి కుటుంబ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, సర్పంచ్ తోట లక్ష్మి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



క్రీడాకారులను అభినందించిన హెచ్‌ఎం శైలజ, పీఈటీలు

ధర్మవరం అర్బన్: రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెచ్‌ఎం శైలజ, హిందీ పండిట్ వేణుగోపాల్, పీఈటీ నాగేంద్ర తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం క్రీడాకారులను అభినందించారు. అండర్-14 విభాగంలో మనోజ్, అండర్-17 విభాగంలో నవనీత్‌రెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. బాస్కెట్‌బాల్‌లో లక్ష్మీనరసింహ ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 24 నుంచి 26 వరకు జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారన్నారు. శ్రీకాకుళం జిల్లా కేశవరావుపేటలో బాల్‌బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలు, బాస్కెట్‌బాల్ పోటీలు కోనసీమ జిల్లా రాయవరంలో జరుగుతాయని తెలిపారు.

ఆత్మీయ ట్రస్ట్ సేవలు ఆదర్శనీయం



ఏఎస్పీ హనుమంతుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ శెట్టిపి జయచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ సూర్యప్రకాష్‌రెడ్డి

ధర్మవరం అర్బన్: ఆత్మీయ ట్రస్ట్ సేవలు ఆదర్శనీయమని అనంతపురం జిల్లా ఏఎస్పీ హనుమంతు తెలిపారు. ధర్మవరం పట్టణంలోని ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ శెట్టిపి జయచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ శెట్టిపి సూర్యప్రకాష్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. ఆత్మీయ ట్రస్ట్ ఉమ్మడి రాయలసీమ జిల్లాల వ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న నిరుపేద రైతు కుటుంబాలు, పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సహాయం చేశారన్నారు. బాస్కెట్‌బాల్ క్రీడాభివృద్ధితో పాటు ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.

ఇంటింటా సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

- పథకాలను ప్రజలకు వివరించాలి
- 'వై ఏపీ నీడ్స్ జగన్'లో ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి



తలుపుల మండలం వేపమానిపేట సచివాలయంలో పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తలుపుల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా శ్రేయస్సు కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని ఎమ్మెల్యే డా.పి.వి సిద్దారెడ్డి అన్నారు. మండలంలోని వేపమానిపేట సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. మాజీ సింగల్ విండో అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేశారు. పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఎమ్మెల్యే డా.పి.వి సిద్దారెడ్డి మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో ప్రతి కుటుంబం రూ.లక్ష నుంచి, రూ.3 లక్షల వరకూ లబ్ధి పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫీనాయక్, మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ టోపీ రమణ, ఈఓపీఆర్డీ శకుంతల, ఎంపీటీసీలు రఘురాములు, లోకనాథరెడ్డి, సర్పంచ్ పెద్దినాయుడు, మర్రిరామయ్య, మధుసూదన్ రెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

ఎన్పీకుంట: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచారు. అందుకే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌ను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పిలుపునిచ్చారు. వెలిచలమల సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలోని వెలిచలమల, పడమరనడింపల్లి పంచాయలకు సుమారు రూ.27 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. అనంతరం పంచాయతీ కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, మండల కన్వీనర్, ఎంపీటీసీ కొత్తరంగారెడ్డి, సర్పంచ్ వెంకటేశ్, ఎంపీడీఓ ఆదినారాయణ, ఈఓఆర్డీ మనోహర్, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవయ్య, పార్టీ సీనియర్ నాయకులు, రిటైర్డ్‌ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, ఈశ్వర్‌నాయక్, గోవిందునాయక్, ఆంజి, మాజీ ఎంపీటీసీ ఈశ్వర్‌రెడ్డి, అల్లాబక్షు, గోపాల్, గంగిరెడ్డి, రామసుబ్బారెడ్డి, వాసుదేవరెడ్డి, తిరుమలనాయుడు, కేశవ, బాబ్జాన్ పాల్గొన్నారు.

తనకల్లు: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని టీ.సదుంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. టీ.సదుం గ్రామ సచివాలయ పరిధిలోనే గత నాలుగున్నరేళ్లలో రూ. 20.36 కోట్లను ప్రజా సంక్షేమం కోసం ఖర్చు చేశామన్నారు. అనంతరంగా నాయకులతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ మహిధర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసుల నాయుడు, చిన్నపరెడ్డి, గౌసపీర్, బాల్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, రమణారెడ్డి, నజీర్, సుబ్బారెడ్డి, సుధాకర్, జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: వైఎస్సార్‌సీపీ పాలనలో పార్టీలకు అతీతంగా ప్రతి ఇక్కరికీ లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. (పంతులచెరువు) తవళం మర్రి గ్రామాల సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కార్యకర్తలు పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, కన్వీనర్ హైదర్‌వలి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సొసైటీ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, సర్పంచ్ స్వర్ణలత, నాయకులు వై.రమణారెడ్డి, లక్ష్మీపతి యాదవ్, సుధాకర్, జి.దామోదర్ రెడ్డి, ఎంపీడీఓ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వాదించాలని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి తెలిపారు. పట్టణంలోని 31వ వార్డులోని సచివాలయ పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జిలాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి సాధిక్ బాషా, శంకర్, బందారు మురళి, ఓంప్రకాష్, అల్తాఫ్, రమేష్, బాబా పాల్గొన్నారు.

బత్తలపల్లి: ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి అన్ని వర్గాల ప్రజలకూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారు. మళ్లీ జగన్‌ను గెలిపిస్తే పథకాలు అందుతాయని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సర్పంచు చల్లా కరుణాకర్‌నాయుడు పేర్కొన్నారు. గురువారం దంపెట్ల సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. గృహసారథులు, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ తిరిగి పథకాలను వివరించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన సర్వే ఫారాలను నింపి మార్కులు వేయించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ దివాకర్, కార్యదర్శి భారతి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు రామాంజనేయులు, స్టోర్ డీలర్ ఆదిశేషయ్య, నాయకులు చెన్నారెడ్డి, కుమ్మర పోతలయ్య, రమణారెడ్డి, గోపాల్‌రెడ్డి, కుమ్మర సుధాకర్, వెంకటనారాయణ, వెంకటపతి, ఆదినారాయణ, ప్రసాదరెడ్డి, సూరీ, బండి నాగభూషణ, ముసలప్ప, రామచంద్ర పాల్గొన్నారు.

జగన్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి

చెన్నేకొత్తపల్లి: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినట్లు ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి తెలిపారు. గురువారం కనుముక్కల గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సానే రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: అర్హులందరికీ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 6వ వార్డులో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం 6వ వార్డులో వెచ్చించిన నిధుల పట్టిక బోర్డును ఆవిష్కరించారు. పథకాలు మళ్లీ రావాలంటే జగన్‌ను మరోసారి సీఎంగా గెలిపించుకోవాలని వివరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రజలకు జగన్ పాలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బ్రహ్మయ్య, పట్టణ సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కలలో కరపత్రాలు అందిస్తున్న నాయకులు



ధర్మవరం పట్టణంలోని 6వ వార్డులో బ్రోచర్లు విడుదల చేస్తున్న ప్రజాప్రతినిధులు



బత్తలపల్లి మండలం దంపెట్ల సచివాలయంలో బ్రోచర్లు అందజేస్తున్న ఎంపీపీ త్రివేణి

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ముదిగుబ్బ: మండల పరిధిలోని మర్తాడు గ్రామానికి చెందిన రామక్కపై లక్ష్మీనారాయణ అనే వ్యక్తి దాడి చేశాడు. ఈ విషయంపై రామక్క ముదిగుబ్బ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీనారాయణపై పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో రామక్క, లక్ష్మీనారాయణ కుటుంబాల మధ్య వివాదం ఉండేది. గురువారం రామక్క ఇంటి వద్ద ఉండగా లక్ష్మీనారాయణ వచ్చి దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. అదే విధంగా ఇంటి ఆవరణలో ఉన్న ఆటోను కూడా ధ్వంసం చేశాడని ఫిర్యాదులో తెలిపింది.

మౌనగిరి క్షేత్రంలో రాష్ట్రస్థాయి భజన పోటీలు



భజన పోటీల్లో పాల్గొన్న బృందాలు

కనగానపల్లి(రాప్తాడు): రాప్తాడు మండలం హంపాపురం సమీపంలో మౌనగిరి క్షేత్రంలో రాష్ట్రస్థాయి భజన పోటీలు గురువారం నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు అనంతపురం జిల్లా నుంచే గాక కర్నూలు, కడప, కర్ణాటక ప్రాంతాల నుంచి కూడా భజన బృందాలు వచ్చాయి. ఈ పోటీలన్నీ శ్రీరామ, ఆంజనేయస్వామి కీర్తనలతో చాలా భక్తిశ్రద్ధలతో జరిగాయి. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఆలయ కమిటీ చైర్మన్ ఈశ్వరయ్యస్వామి ప్రత్యేకంగా సన్మానించి, బహుమతులు అందించారు.

నేటి నుంచి వలంటీర్లకు శిక్షణ

కనగానపల్లి: ఆడుదాం.. ఆంధ్రకు అనే కార్యక్రమంపై గ్రామ వలంటీర్లకు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అలివేలమ్మ తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రం కనగానపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద రోజు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ట్రాక్టర్

- వ్యక్తికి తీవ్ర గాయాలు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని రాజేంద్రనగర్‌లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తాడిమర్రి మండలం పెద్దకోట్ల గ్రామానికి చెందిన కోనయ్య తన భార్య వీరనారమ్మను ద్విచక్ర వాహనంలో ఎక్కించుకుని ధర్మవరం పట్టణం రాజేంద్రనగర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లి భార్యను అక్కడే వదిలిపెట్టాడు. అనంతరం కోనయ్య ద్విచక్ర వాహనంలో పట్టణంలో పని నిమిత్తం వస్తుండగా రాజేంద్రనగర్ మూడు రోడ్ల వద్దకు రాగానే ట్రాక్టర్ వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో కోనయ్య కాలు విరిగింది. స్థానికులు, బంధువులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సత్యసాయి సేవలు అమోఘం

- ఘనంగా సత్యసాయి బాబా జయంతి

తాడిమర్రి: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం భగవాన్ సత్యసాయి బాబా జయంతి నిర్వహించారు. తాడిమర్రిలోని పీర్ల చావిడి వద్ద సత్యసాయి బాబా భక్తులు బండారు వెంకటేష్, వీరబొమ్మ సత్యనారాయణ, మదరాసు పుల్లయ్య ఆధ్వర్యంలో బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అలాగే సత్యసాయి తాగునీటి సంపు వద్ద బాబా చిత్రపటానికి కార్మికులు పూజలు చేపట్టారు.

అనంతరం తాడిమర్రి ప్రధాన బాజారులో గ్రామస్తులు మిఠాయిలు పంచిపెట్టారు. పిన్నదరి ఎస్సీ కాలనీలో బాబా విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కాలనీవాసులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సత్యసాయి కార్మికులు నాగార్జున, పెద్దబిలేసు, నడిపి ఓబులేసు, లక్ష్మీనారాయణ, మహేశ్వర్‌రెడ్డి, చిన్న ఓబిలేసు, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

తలుపుల: స్థానిక మూడు రోడ్ల కూడలిలో బాబా చిత్రపటానికి పూజలు చేపట్టారు. సత్యసాయి బాబా జాతికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. అనంతరం అన్నదానం చేశారు.

బత్తలపల్లి: భగవాన్ శ్రీసత్యసాయి బాబా ట్రస్టు ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు అమోఘమని పలువురు భక్తులు కొనియాడారు. సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకుని మండలంలోని సత్యసాయి వాటర్ ట్యాంకుల వద్ద బాబా చిత్రపటాలకు పూజలు చేశారు. మండలంలోని 40 గ్రామాల్లో సత్యసాయి మంచినీటి కొళాయిల వద్ద మహిళలు పూజలు చేపట్టారు. మాల్యవంతంలోని భగవాన్ సత్యసాయి బాబా మందిరంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం బత్తలపల్లిలోని పురవీధుల్లో బాబా చిత్రపటాన్ని ఊరేగించారు. సూపర్‌వైజర్ శంకర్, కార్మికులు అనంతయ్య, మారుతి, బాషా, సద్గురు, రాము, నరసింహులు, చందు, రఘుపతి, మురుగేష్ పాల్గొన్నారు.

తనకల్లు: మండల పరిధిలోని చీకటిమానిపల్లి సాయిబాబా మందిరంలో గురువారం సాయిబాబా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. పుట్టపర్తి సాయిబాబా కారణ జన్ములని కొనియాడారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బైక్ భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తోపు పారేసు, నాయకులు మురళీరెడ్డి, ఉదయ్‌కుమార్, కిష్టప్ప, నరసింహులు, నారాయణ పాల్గొన్నారు.

కదిరి టౌన్: సత్యసాయి బాబా జయంతి సందర్భంగా గురువారం ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. పట్టణంలో పురవీధుల్లో సత్యసాయి బాబా చిత్రపటాన్ని ఊరేగించారు. సాయిబాబా కీర్తనలు ఆలపించారు.

చెన్నేకొత్తపల్లి: మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో పుట్టపర్తి సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఓబుళంపల్లి, వెంకటంపల్లి, కనుముక్కల, బసంపల్లి గ్రామాల్లో సత్యసాయి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.



పుట్టపర్తిలో భక్తులకు అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, తదితరులు



కదిరిలో సత్యసాయి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

అన్నదానం..

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తిలోని ఆర్‌వీజే ఆటో యూనియన్ వేలాది మంది భక్తులకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చేతుల మీదుగా అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ, బీజేపీ నాయకులు, సేవా సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ధర్మవరం అర్బన్: ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం సత్యసాయి జయంతి సందర్భంగా యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దాతలు నాగేంద్రగుప్త, రమ్య దంపతుల సహకారంతో 300 మంది రోగులు, వారి సహాయకులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు వెకే శ్రీనివాసులు, కార్యదర్శి సుకుమార్, సభ్యులు పోలా ప్రభాకర్, రమేష్‌బాబు, డాక్టర్ బీవీ సుబ్బారావు, ప్రసాద్ పాల్గొన్నారు.



ఓబుళంపల్లిలో కేక్ కట్ చేస్తున్న సత్యసాయి భక్తులు



రోగులకు అన్నదానం చేస్తున్న యువర్స్ ఫౌండేషన్ సభ్యులు



తాడిమర్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న సత్యసాయి భక్తులు

నేడు పలు గ్రామాల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్'

కదిరి అర్బన్: మండల పరిధిలోని కే.బ్రాహ్మణపల్లిలో శుక్రవారం మధ్నాహ్నం 12 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ఉంటుందని మండల కన్వీనర్ ప్రకాష్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈదుల ముష్టూరులో..

బత్తలపల్లి: మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం సాయంత్రం 3 గంటలకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి గురువారం తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొనాలని కోరారు.

శుభకార్యం

అమడగూరు: మండలంలోని పేరంవాండ్లపల్లిలో గురువారం యశ్‌పాల్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పూజల్లో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. అనంతరం మండల కార్యకర్తలు, నాయకులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, నాయకుడు శివశంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్

ముదిగుబ్బ: మండల పరిధిలోని మద్దిలేరు ఏరు నుంచి ముదిగుబ్బకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం సెబ్ పోలీసులు సీజ్ చేశారు. సీజ్ చేసిన ట్రాక్టర్లను ముదిగుబ్బ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్లు మల్లికార్జున, మునిస్వామిపై కేసు నమోదు చేసినట్లు సెబ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు.

పరామర్శ

కదిరి అర్బన్: పట్నం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త రామాంజనేయులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడిని గురువారం ఎంపీపీ అమరనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్ పరామర్శించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి వైద్య ఖర్చులకు రూ. 10 వేలు ఆర్థికసాయం పంపించారు. ఆ మొత్తాన్ని ఎంపీపీ అమర్‌నాథ్ రెడ్డి అందజేశారు.

నేడు తారురోడ్డు ప్రారంభం

తనకల్లు: మండల పరిధిలోని చీకటిమానిపల్లి నుంచి ఎర్రబల్లి మీదుగా రాష్ట్ర సరిహద్దు వరకూ నూతనంగా నిర్మించిన తారురోడ్డును శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి ప్రారంభిస్తారని మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి స్థానిక సంస్థల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

అమడగూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మునెప్ప ఓ ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే పనులపై చర్చించడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

రేపు ధర్మవరంలో..

ధర్మవరం రూరల్: ధర్మవరం మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 25న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సౌజన్య కుమారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

కంటి ఆపరేషన్లకు 42 మంది ఎంపిక



ఓడీచెరువు ఆసుపత్రి నుంచి ఆపరేషన్‌కు బయలుదేరుతున్న దృశ్యం

ఓడీచెరువు: మండలంలోని వివిధ పంచాయతీల్లో ఇటీవల జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో కంటి ఆపరేషన్లకు 42 మంది ఎంపికైనట్లు డాక్టర్ భానుప్రకాష్ తెలిపారు. గురువారం వీరిని ఆపరేషన్ల కోసం కడప పుష్పగిరి ఆసుపత్రికి తీసుకెళ్లామన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



బత్తలపల్లిలో విద్యార్థినికి ట్యాబ్ అందజేస్తున్న అధికారులు



చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులు

చెన్నేకొత్తపల్లి: స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు ట్యాబ్‌లను ఎంఈఓ-1 మున్వర్‌బాషా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. దివ్యాంగ విద్యార్థులకు చేయూతనందించే లక్ష్యంలోనే ట్యాబ్‌లను ప్రభుత్వం అందిజేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 ప్రసన్న కుమార్ నాయుడు, ఐఈఆర్‌టీలు వెంకటలక్ష్మి, నాగేంద్ర పాల్గొన్నారు.

బత్తలపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యారంగంలో సమూల మార్పులు తీసుకువస్తూ విద్యాభివృద్ధికి ఇతోధికంగా ఖర్చు చేస్తున్నారని మండల విద్యాశాఖాధికారులు చాముండేశ్వరి, సుధాకర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.హాని (పదో తరగతి)కి సమగ్ర శిక్ష ద్వారా వచ్చిన రూ.37 వేలు విలువైన ట్యాబ్‌ను అందజేశారు. వినికిడి లోపం ఉన్న విద్యార్థిని గుర్తించి ప్రభుత్వం ట్యాబ్‌ను అందజేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్టీలు ఖాదిరెడ్డి, ప్రసాద్, సీఆర్పీలు వెంకటరమణ పాల్గొన్నారు.